# "డాక్టర్లున్నారు జాగ్రత్త!"

- లక్ష్మీ భారతీరెడ్డి




**వా**మనమూర్తి మెలికలు తిరిగిపోతూ లబోదిబోమంటున్నాడు. ఎలా వచ్చిందో గాని నాల్రోజుల నుండి నడుం నొప్పి పీడిస్తోంది అతన్ని. ఆ బాధను చూడలేక బావురుమంటోంది అతని బామ్మ.

"ఊరుకోరా వామనా! అయినా ఈ పాడు నడుం నొప్పి నీకే రావాల్రా? ఊళ్ళో ఇంతమందుండగా? కాస్త ఓపికపట్రా నాయనా! పొలం గట్టుకెళ్ళి గుంత గరిమెళ్ళాకు తెచ్చి మెత్తగా నూరి కడ్తానని నాల్రోజుల నుంచీ మొత్తుకుంటుంటే వింటున్నావా? ఆ ఆకుగాని రసం తీసి కట్టానంటే అర్థరోజులో నీ నడుం నొప్పి మాయం అయ్యిపోతుంది" వామనమూర్తిని ఓదారుస్తూ అంది బామ్మ.

"గుంత గరిమెళ్ళాకా? ఇంకా నయం గన్నేరాకులు కడతాననలేదు. చచ్చి ఊరుకుండేవాడిని. నీనాటు వైద్యం నాకొద్దుగానీ ఓ

## ఈ రెండూ వుంటాయి



సెక్స్, వయొలెన్స్ ఈ రెండూ ప్రధానంగా 'అభయ్' చిత్రంలో చోటు చేసుకుంటాయి. మిగతా అంశాలేమీ దొరకలేదా? అని మీరడగొచ్చు. ఈ రోజు 'యూత్'ని పెడదోవ పట్టిస్తున్న అంశాలు ఈ రెండే. దీని మీద చేసే కథే అభయ్. కథలోని పాత్రల మేరకే పాత్రధారుల్ని ఎంపిక చేసుకున్నాం అంటున్నాడు కమల్. ఈ పేరుతో మీరు చేస్తున్నదేవిటి?

మూడొందలు పడేయ్.. తిరుపతికి వెళ్ళి మంచి డాక్టరు వద్ద చూపించుకుంటాను" పీలగొంతుతో అన్నాడు వామనమూర్తి.

"ఉచిత వైద్యాన్ని కాదని, ఉత్తి పుణ్యానికి డబ్బులు తగలేస్తానంటావెందుకురా సన్నాసి?"

"ఆ నీకలాగే అన్పిస్తుంటుందిలే. నా నడుం నొప్పి నీకు వస్తే గాని ఆ బాధేంటో నీకు తెలీదు. నీకేం ముసల్దానివి. నడుం విరిగినా నష్టం లేదు. మరినేనో మంచి వయసులో ఉన్నవాడికి నడుంపోతే పిల్లనెవరిస్తారే?"

ఎలాగైతేనేం బామ్మను ఓడించి, విజయం సాధించి మూడొందలు గుంజేసుకుని వైద్యానికని తిరుపతికి బయలుదేరాడు వామనమూర్తి.

✳ ✳ ✳

తిరుపతి వామనమూర్తికి కొత్తేం కాదు. కొత్త సినిమాలు రిలీజైన మొదటి రోజే తిరుపతిలో వాలిపోతుంటాడు. ఎటొచ్చీ అతనికి సినిమా హాళ్ళ గురించి తెలిసినంతగా డాక్టర్ల గురించి తెలీదు పాపం!

సెంట్రల్ బస్టాండులో దిగి ఓ చెయ్యి నడుం పైన వేసుకుని, మరో చెయ్యి ఊపుకుంటూ ఆటోస్టాండు చేరాడు.

"ఆటోబాబూ! వస్తావా?" నెమ్మదిగా అడిగాడు ఆటో అతన్ని.

"ఎక్కడికీ?" నోట్లోని బీడీ ముక్కను తుపుక్కున ఊసేసి ప్రశ్నించాడతను.

"డాక్టర్.... అదే నడుం నొప్పి దగ్గరికి"

"డాక్టర్ నడుం నొప్పా? పాతికేళ్ళుగా ఈ టౌన్‌లోనే ఆటో నడుపుతున్నాను.

"ఏ మూల ఏముందో నాకు బాగా తెలుసు. మరీ డాక్టర్ నడుం నొప్పి గురించి వినలేదే?" ఆశ్చర్యపోతూ అన్నాడు ఆటో అతను.

"అబ్బా! డాక్టర్ నడుంనొప్పి అంటే అది డాక్టర్ పేరు కాదయ్యా. అసలు సంగతేవిటంటే నాకు నడుం నొప్పి చూపించుకోడానికి వచ్చాను".

"ఓ అదా విషయం! మరి చెప్పవేం? పోతుంది. నీ నడుం నొప్పి పోతుందిలే. నాకు తెలిసిన డాక్టరున్నాడు. పేరు డాక్టర్ తికమకం"

"అదేం పేరయ్యా బాబూ! కొంపదీసి ట్రీట్‌మెంట్ కూడా తికమకగానే ఇస్తాడా ఏంటి? ముందుగానే నా రోజులు బాగాలేవు".

"అబ్బే భయపడకండి! పేరెలా ఉన్నా ఆయన వద్ద ట్రీట్‌మెంట్ తీసుకుంటే అంతే, ఒక్క సూదిమందుతో 'హరీ' మని వెళ్లిపోతారు".

"అంటే పోతారా?" అంటూ రెండు చేతులు పైకి ఎగరేశాడు వామనమూర్తి.

"ఛ... ఛ.... అవేం మాటలూ? పోతారు అంటే జబ్బు తగ్గి 'ఇంటికిపోతారు" అనర్థం".

"డబ్బేమాత్రం తీసుకుంటారు?"

"జబ్బును బట్టి".

"నువ్వేమాత్రం తీసుకుంటావ్ బాడుగ?"

"పోతే పాతిక, వస్తే పాతిక".

"కాస్త తగ్గరాదూ?"

"ముందు జబ్బు చూపించుకోరాదూ! డబ్బు గురించి ఆలోచిస్తావెందుకు?"

"సరే పద" ఆటో ఎక్కేశాడు వామనమూర్తి.

ఆటో బయలుదేరింది.

క్లినిక్ ముందాగిన ఆటోలో నుండి దిగి బోర్డుకేసి చూశాడు వామనమూర్తి.

"డాక్టర్ తికమక, ఎబిసిడి, ఇయఫ్‌జి" అనుంది.

"ఇదేమిటయ్యా డాక్టర్ క్వాలిఫికేషన్ విచిత్రంగా రాసుకున్నాడు. ఏ డాక్టరైనా ఎమ్‌బిబియస్ అనో లేదా మరేదో రాసుకుంటుంటారు. మరీ ఎబిసిడి, ఇయఫ్‌జి ఏమిటి? కొత్తగా ఉంది?"

వామనమూర్తి ప్రశ్నకు పకపకమని నవ్వి పళ్ళు ప్రదర్శన చేస్తూ

"ఓర్నీ నీకామాత్రం తెలీదటయ్యా? ఎబిసిడి అంటే ఆలిండియా బోర్డ్ సర్టిఫికేట్ ఫర్ డిసీజస్ అని, ఇయఫ్‌జి ఎర్నింగ్ ఫీజ్ గ్రాండ్లీ అనర్థం.

"బాబూ నీపేరేంటమ్మా?"

"శంఖుతీర్థం!"

"శంఖుతీర్థమో, కపిలతీర్థమోగాని మొత్తానికి మంచి డాక్టర్నే పట్టావు" వామనమూర్తి మాటల్లో ఏం జరగబోతోందిరా? దేవుడా? అన్న భయం లేకపోలేదు. శంఖుతీర్థం, వామనమూర్తి ఇద్దరూ క్లినిక్‌లోనికెళ్ళారు. క్లినిక్ అంతా ఖాళీగా ఉంది. ఒక్క పేషెంటూ లేడు.

"శంఖుతీర్థం! మంచి డాక్టర్ అని కితాబు కూడా ఇచ్చావు. ఏడీ ఒక్కడంటే ఒక్క పేషెంటూ లేడు" తన ధర్మ సందేహాన్ని వెలిబుచ్చాడు వామనమూర్తి.

"వచ్చిన పేషెంట్లంతా ఇక్కడే సెటిల్ అయిపోతారటయ్యా, నీ పిచ్చి కాకపోతే! నడూ లోనికి" అంటూ వామనమూర్తి చెయ్యి పట్టుకుని డాక్టర్ గదిలోనికి ప్రవేశించాడు.

## లేడీ అమీర్‌ఖాన్

అమీర్‌ఖాన్‌కి బాలీవుడ్‌లో మంచి పేరుంది. అతని సినిమాల్లో విషయం వుంటుంది. సక్సెస్ రేటు ఎక్కువ.తన సినిమాలు డెఫినెట్‌గా హిట్టవుతాయన్న నమ్మకం ముఖ్యంగా తన పర్సనాలిటీని మోల్డ్ చేసుకొనే విషయంలో అమీర్ ప్రదర్శించే తెలివితేటలు అమోఘం. కేవలం అటువంటి తెలివి తేటలున్న నటి 'టాబూ' అంటోంది బాలీవుడ్ వర్గం. ముఖ్యంగా ఆమెతో పని చేసిన మాదూర్ బందార్కర్ 'లేడీ అమీర్‌ఖాన్' అని కితాబిచ్చాడు. (ఇంకేం టాబూ అర్జంట్‌గా మరో లగాన్ సినిమా నిర్మించడమే ఆలస్యం!)



తన గదిలో ఒంటరిగా కూర్చున్న డాక్టర్ తికమకం గోళ్ళు కత్తిరించుకుంటూ, తలగోక్కుంటూ ఉన్నాడు.

"సార్!" అవసరం తనదేగనుక ముందుగా వామనమూర్తే పిలిచాడు.

ఆ పిలుపుకు నైల్ కట్టర్ని హడావుడిగా ప్రక్కన పెట్టేసి, జుత్తు సవరించుకుంటూ తలెత్తి 'ఎస్!' అన్నాడు డాక్టర్ తికమకం.

"నాపేరు వామనమూర్తి. నాకు నడుం నొప్పి చూపించుకోడానికి వచ్చాను".


"అలాగా! ఆహా...! నడుం నొప్పన్నారు ఎంతకాలంగా ఉందేవిటి పాపం?"

"ఎంతోకాలంగా లేద్సార్! నాల్రోజుల నుండే"

"ఏమన్నా మందులు వాడావా పాపం!"

"లేదండి"

"నో ప్రాబ్లం. నీ నడుం నొప్పిని మాయం చేస్తాను. కొన్ని టెస్టులు రాసిస్తాను. రిజల్ట్ వచ్చేవరకు టెంపరరీ రిలీఫ్ కోసం కొన్ని మందులు రాసిస్తాను. నువ్వీటెస్టులు అన్నీ చేయించుకుని రిజల్ట్‌తో సహా వస్తే అప్పుడు మళ్ళీ మందులు రాసిస్తాను" అంటూ చకచకా రెండు చీటీలు రాసి వామనమూర్తి చేతిలో పెట్టాడు డాక్టర్ తికమకం.



## మళ్ళీ కలిసి పోయాం

రామ్‌గోపాల్ వర్మ, మనోజ్ బాజ్‌పాయ్ ఇద్దరూ మళ్ళీ కలిసిపోయారు. ఇద్దరి మధ్య పచ్చగడ్డేస్తే భగ్గుమండేది, అటువంటిది మళ్ళీ తాము తీస్తున్న అండర్ వరల్డ్ చిత్రంలో కలిసి పని చేస్తున్నారు. గతం గతః మళ్ళీ మరో చరిత్రని సృష్టిద్దాం అంటున్నాడు రామ్‌గోపాల్‌వర్మ. గతంలోంచి తేరుకోడానికి ప్రయత్నిస్తున్నాడు మనోజ్ బాజ్‌పాయ్.

"ఇవేమిటి సార్?" అడిగాడు అయోమయంగా వామనమూర్తి.

"ఒకటి టెస్టుల లిస్ట్, రెండోది మందుల లిస్టు."

"ఏఏ టెస్టులు రాసారు?"

"నడుం ఎక్సరే, గుండె ఎక్సరే, రక్త పరీక్ష, మూత్రం పరీక్ష, మల పరీక్ష, గల్ల పరీక్ష".

"నాకు నడుం నొప్పి గనక నడుం ఎక్సరే అన్నారు బాగుంది. మరి గుండె, రక్తం, మూత్రం, మల, గల్ల పరీక్షలెందుకు సార్ నాకర్థం కావటంలేదు. కనీసం స్టెతస్కోప్‌తో కూడా పరీక్షించలేదు. ఏకంగా మందులు టెస్టులు రాసేశారు!"

"ఏంటయ్యా? డాక్టర్ని నేనా? నువ్వా? ఏ జబ్బుకు ఏ మందివ్వాలో నిర్ణయించాల్సింది నేనా? నువ్వా? ఇన్ని పరీక్షలెందుకని ప్రశ్నిస్తున్నావ్? స్టెతస్కోప్‌తో పరీక్షించను నీకేమైనా గుండ జబ్బుటయ్యా?" రొప్పుతూ చిర్రెత్తుకుపోతూ అరిచాడు తికమకం.

"సారీ.... సారీ! మీరే డాక్టరు, నేనే పేషెంట్ని. ఇంతకూ ఈ టెస్టులకు ఎంత ఖర్చు అవుతుంది సార్?"

"మూడొందలు కావచ్చు! అలారా దారికి హమ్మా....!"

"మరి మందులకో!"

"వంద ఊడచ్చు!"

"పరీక్షల తర్వాత రాసే మందుకో?"

"హీన పక్షం రెండువందలు అవ్వచ్చు."

"అంటే ఆరొందలవుతుందన్నమాట! అయ్యబాబోయ్ నడుం నొప్పికే ఆరొందలా?"

"అవును. అంతేకాదు ఈ టెస్టులు అన్నీ మా డాక్టర్ తికమకం ల్యాబ్‌లోనే చేయించుకోవాలి. మందులన్నీ మా డాక్టర్ తికమకం మెడికల్ షాపులోనే కొనాలి. అలా చేస్తే అయిదుశాతం డిస్కౌంట్ కూడా ఉంటుంది".

"ఆ ల్యాబూ, మెడికల్ షాపూ మీవా సార్?"

"నువ్వో పిచ్చి పేషెంటువు కాకపోతే... పేరు వింటే తెలీలేదుటయ్యా?"

"సరే వస్తాను సార్!"

"ఎక్కడికి నా ఫీజు ఇవ్వకుండానే?"

"ఎంతండి?"

"యాభై ప్లస్ టాక్స్ పది మొత్తం అరవై"

"టాక్సా? అదేం టాక్సండి. పేషెంట్లక్కూడా టాక్సులున్నాయా?"

"మరీ.... వాదించక ఇచ్చుకో... ఇచ్చుకో."

బామ్మ మాట విననందుకు తనని తానే తెగ నిందిందుకుంటూ యాభై నోటు డాక్టరుకు అందించి, శంఖుతీర్థం వంక కొరకొరా చూస్తూ బైటపడ్డాడు వామనమూర్తి.

ఆటో కదిలింది.

"బానే ఉందయ్యా! ఉన్ని బట్టలకు కక్కుర్తిపడితే ఉన్న బట్టలూ పోయాయని మొత్తానికి మంచి డాక్టర్ పాలనే పడేశావు నన్ను! హమ్మ! రెండు చీటీలు రాసిచ్చినందుకు ఫీజు యాభై గుంజాడు కదయ్యా!"

"ఇదిగో ఊరికే సనక్కండి. నాకు తెలిసిన డాక్టరున్నాడని చెప్పానే కానీ మిమ్మల్ని బలవంతానగానీ లాక్కొచ్చానా? జబ్బొచ్చినపుడు డబ్బు చూసుకోకూడదు. అంతగా ఇదైపోయేవారు ఏ నాటుమందులో తీసుకోకూడదు?"

"అదే... అదే.... నా బుద్ధి తక్కువ పని. పాపం మా ముసల్ది అక్కడికీ నెత్తిన నోరుపెట్టుకుని చెప్పింది విన్నానా? లేదు?"

సెంట్రల్ బస్టాండు రావడంతో ఆటో దిగి కన్నీళ్ళ పర్యంతం అయిపోతూ

"ఇదిగో నీ బాడుగ" అని ఆటో అతనికి డబ్బిచ్చేశాడు వామనమూర్తి.

* * *

వీధి అరుగుపై కూర్చొని చాటలోని బియ్యం అరమీటరు ఎత్తుకెగసేలా చెరుగుతున్న బామ్మ అప్పుడే ఎదురుగా వచ్చి నిలబడ్డ వామనమూర్తిని చూసి "వచ్చావట్రా పిచ్చికొయ్యా! ఇంకా రాలేదేమిటా అని ఎదురుచూస్తున్నా!" అని చాట పక్కన పడేసింది.

"పొద్దుననంగా వెళ్ళి చచ్చీ చెడి ఇప్పుడనగా ఇల్లు చేరితే నీకంతా వేళాకోళంగా ఉందంటే?" కస్సుమని అరుగుపై చారగిలపడ్డాడు వామనమూర్తి.

"ఒరి నీకోపం కొరివి దెయ్యాలెత్తుకెళ్ళా! ఇప్పుడు నేనేమన్నాననిరా ఆ విసుగు? డాక్టర్ వద్ద చూపించుకున్నావా? ఏమన్నారు? అవునూ మందులేవిరా? డబ్బు గాని సరిపోలేదా?"

"ఆపవే బామ్మా! మందులు లేవు, మాకులు లేవు. అయినా వాళ్ళేం డాక్టర్లే. కన్ను నొప్పని వెళ్తే పన్నులూడ బెరికే డాక్టర్లు. కాసంత నడుంనొప్పికి అన్ని రకాల టెస్టులు రాస్తాడా? పైగా ఫీజు కోసం గోలొకటి?"

"అసలేమయిందిరా?"

"ఏమైందా?"- అంటూ జరిగిన కథంతా చెప్పి బావురుమన్నాడు వామనమూర్తి.

"వాడి జిమ్మడిపోను. వాడి ప్రాక్టీసు పందులుకాయా? అలా జరిగిందేవిట్రా అమాయక చక్రవర్తీ!"

"చాల్లే ఆ ఎత్తిపొడుపులు... బామ్మా!"

"చెప్పరా పిచ్చి నాగన్నా!"

"పొలం గట్టుకెళ్ళిరావూ?"

"ఎందుకురా?"

"గుంత గరిమెళ్ళాకుకే......!"

❋